క్లుప్తంగా

అవయవదానంపై అవగాహన

మధిర: సమాజ సేవలో భాగంగా శరీర, నేత్ర, అవయవదానంపై రిటైర్డ్ ఎంపీడీఓ, శరీర, నేత్ర, అవయవదాన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు అవగాహన కల్పించారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యారోగ్య సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ని సన్మానించారు. వైద్యులు పథ్వీరాజ్ నాయక్, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ కొండయ్య ఉన్నారు.

అగ్నిప్రమాదాలపై..

ఏన్కూరు: మండల పరిధిలోని మేడేపల్లి, కాలని నాచారం గ్రామాల్లో అటవీశాఖ అధికారులు అడవిలో అగ్నిప్రమాదాల నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. డీఆర్ఓ శ్రీనివాస్, ఎఫ్‌బీఓలు శ్రీను, చందర్, స్వాతి, సైదులు, నర్సింహారావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై..

ముదిగొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. యాంటీ నార్కోటిక్ బ్యూరో ఖమ్మం సర్కిల్ సీఐ రాము మాట్లాడుతూ... విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. ఎస్సై నరేష్, ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని ద్వారకాపురి కాలనీలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సీహెచ్.సుబ్బయ్య, లక్ష్మీ దంపతులు రూ.10,116లు, జంగారెడ్డిగూడెంకు చెందిన మానికల ప్రసాద్, శివపార్వతి దంపతులు రూ.10,116లు చొప్పున మంగళవారం విరాళాలను ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, వెంకటేశ్వరరావు ఉన్నారు.

వేర్వేరు ఘటనల్లో కేసుల నమోదు

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరుకు చెందిన దంపతులను బెదిరించిన ఘటనలో మొగిలి శ్రీను, నరేష్, మాధవరావు, వీరబాబు, బొజ్జగాని వెంకటేశ్వర్లుపై కేసు నమోదైంది. ఖమ్మంలో నివాసం ఉంటున్న మొగిలి అభిలాష్ – మమత దంపతులు సోమవారం రాత్రి కారులో ప్రొద్దుటూరు వచ్చి తిరిగి వెళ్తుండగా గ్రామానికి చెందిన ఐదుగురు అడ్డగించి కారు అద్దాలు పగులగొట్టి వారిపై దాడి చేసి చంపుతామని బెదిరించారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కాగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు. అలాగే, రామకృష్ణాపురానికి చెందిన పోతురాజు నవ్యతో గొడవ పడిన పోతురాజు వెంకటేశ్వర్లు, లింగమ్మ, ఆనంద్, రెడ్డిబోయిన లలిత ఆమెను చంపుతామని బెదిరించగా కేసు నమోదైంది. అంతేకాక నాగులవంచకు కందిమళ్ల వెంకటేశ్వర్లు మేకలను బైరు నాగరాజు, రామకృష్ణకు చెందిన మొక్కజొన్న చేనులో మేపాడని దాడిచేశారు. ఘటనపై వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

పోటీలు సమర్థవంతంగా నిర్వహించాలి

బోనకల్: గ్రామస్థాయిలో క్రీడాపోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: సీఎం కప్ క్రీడల్లో భాగంగా ఈ నెల 7 నుంచి నిర్వహించనున్న పంచాయతీల క్రీడల సన్నాహక సమావేశాన్ని మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్‌లో నిర్వహించారు. పీడీలు జమలయ్య, త్రిపుర నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

నివాళి..

ఏన్కూరు: మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు గిద్దగిరి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాజు, ఇంజం దేవదాస్, గణేష్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

మధిర: మధిర కారు ఓనర్స్, డ్రైవర్స్ సంఘం అధ్యక్షుడిగా గొల్లమందల బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక సాగర్ విహార్ విశ్రాంతి భవనంలో సంఘం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పదిమల గోపాలకృష్ణ, గౌరవ సలహాదారులుగా సలీం, లవ్‌కుమార్, గౌస్, సంగన్న, కందుల రమేష్, సభ్యులుగా షేక్ నాగుల్ మీరా, మున్నీర్, తోక సతీష్, అఫ్రోజ్, వెంకయ్య, సైదులు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, యోగి ఎన్నికయ్యారు.

పింఛన్లు ఇవ్వాలి

వైరా: పెండింగ్‌లో ఉన్న వితంతువు పింఛన్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. బొంతు సమత, కృష్ణవేని, మల్లికాంభ, ప్రమీల, విజయ, సులోచన ఉన్నారు.

పథకాలను వినియోగించుకోవాలి

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు


మధిర: ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లత

మధిర: ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత కోరారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మీ రమేష్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు సన్మానం

వైరా: వైరాలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమిషనర్ వేణు మున్సిపల్ కార్మికులను సన్మానించారు. అనంతరం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి కార్మికులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, కౌన్సిలర్ మాదినేని సునీత, నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, పమ్మి అశోక్ తదితరులు న్నారు.

సత్తుపల్లిలో 2కే రన్

సత్తుపల్లిటౌన్: ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు, మేనేజర్ మైసా శ్రీనివాసరావు, ఏఈ సురేష్, మెప్మా, అంగన్‌వాడీ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కాకర్లపల్లి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు కళాజాత ద్వారా పాటల రూపంలో వివరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి చాపలమడుగు కోటేశ్వరరావు బృందం ప్రజలకు ఆరుగ్యారంటీల అమలుపై పాటలతో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు చాపలమడుగు కోటేశ్వరరావు బృందం, మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, మేడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


వైరా: కార్మికులను సన్మానిస్తున్న జైపాల్


సత్తుపల్లిటౌన్: 2కే రన్..


సత్తుపల్లిరూరల్: కళాజాత..

హామీల అమలులో పూర్తిగా విఫలం


మాట్లాడుతున్న వినోద్‌రావు

వైరా: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు విమర్శించారు. వైరా పట్టణ కేంద్రంతో పాటు రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల్లో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో 66 మోసాలకు పాల్పడిందని విమర్శించారు. వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కార్యదర్శి భూక్యా శ్యాంసుందర్, కోసూరి గోపాలకృష్ణ, దోసపాటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పల్లివేట ఉత్సవం

మధిర: మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. నిర్వాహకులు చలువాది ధర్మారావు, శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పాశికంటి గాంధీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



వైరారూరల్: మండలంలోని గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాయల స్వరాజ్యలక్ష్మీ జ్ఞాపకార్థం మంగళవారం అన్నదానం నిర్వహించారు. నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వర్లు, ఉపేంద్రరావు, మరికంటి రాంగోపాల్, రామారావు, వాసు, రాయల రోజా, శ్రీదేవి, ఆశ్రమ నిర్వాహకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కొణిజర్ల: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొణిజర్లకు చెందిన కె.రామలక్ష్మణుడు, అతని భార్య పద్మ, ఎస్.గోవర్ధన్ ముగ్గురు బైక్‌పై పల్లిపాడు నుంచి కొణిజర్ల వస్తుండగా కొణిజర్ల దగ్గర వారిని వెనుకనుంచి లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వారికి గాయాలవ్వగా స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు.

ప్రాన్ కిట్లు పంపిణీ

మధిర: నూతన ఉపాధ్యాయులకు మంగళవారం మధిర సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద ఎస్‌టీఓ టి.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రాన్ కిట్ పంపిణీ చేశారు. పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలె సుధాకర్, బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, బాలకృష్ణ, రామ్మోహన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి


సమస్య వివరిస్తున్న గ్రామస్తులు

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ఊరచెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. బోనకల్ వైపు వచ్చే ప్రధాన రహదారి పక్కన చెరువు ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని రిటర్నింగ్‌వాల్ నిర్మించాలని కోరారు. కందులు పాపారావు,బుంగా నరేష్ పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

ఏన్కూరు: మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ శ్రీనివాసరావుకు మంగళవారం సమ్మె నోటీసును అందజేశారు. రాష్ట్ర కమిటీ ప్రకటించినట్లుగా ఈ నెల 6 నుంచి సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు భూక్య లచ్చి రామకృష్ణప్రసాద్, రుద్రగిరిరావు, సీఆర్పీలు సుమన్, శివాజీ, హరిత, లతా, ఎస్ఓ లావణ్య, రాధాకుమారి, అపర్ణ, కవిత, స్రవంతి, నీలావతి, మంగతాయారు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తాం..

వైరా: వైరా మండలంలో దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు హెచ్చరించారు. వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో మంగళవారం మల్లెంపాటి రామారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేడా శరబంధి, వనమా చిన్న సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు, షేక్ జానిమియా, సంక్రాంతి నర్సయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఏన్కూరు: ఎలాంటి మినహాయింపు ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో రైతుసంఘం ఆధ్వర్యంలో రుణమాఫీపై వివరాల సేకరించారు. సీపీఎం మండల కార్యదర్శి నాగేశ్వరరావు, భూక్యా లక్ష్మా, తమ్మినేని వెంకయ్య, చిన్నజోగయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి అవార్డు


మురళీకృష్ణను అభినందిస్తున్న హెచ్ఎం శాంతి


ముదిగొండ: ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు అవదానుల మురళీకృష్ణ జ్ఞాననంది ఉత్తమ ఆదర్శ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం హెచ్ఎం శాంతి, ఉపాధ్యాయులు మురళీకృష్ణను అభినందించారు.

ఇంటి స్థలం ఇప్పించి న్యాయం చేయాలి

కారేపల్లి: వ్యవసాయభూమితో పాటు ఇంటి స్థలాన్ని కొందరు ఆక్రమించుకోగా, అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని మండలంలోని పోలంపల్లికి చెందిన మోకాళ్ల సమ్మక్క వాపోయింది. ఈ సందర్భంగా మంగళవారం ఆమె వెల్లడించిన వివరాలు... సమ్మక్క ఆమె మామ మోకాళ్ల నర్సయ్య పేరిట ఇంటిస్థలంతో పాటు వ్యవసాయభూమి ఉండగా, 1988లో ప్రభుత్వం పట్టా సైతం జారీ చేసింది. అయితే, ఈ భూమిని కొందరు ఆక్రమించుకోగా 2007లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన పత్రం, తన మామ పేరిట ఉన్న పహణీ జిరాక్స్‌లతో సహా ప్రజావాణితో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వెల్లడించింది. ఇకనైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని సమ్మక్క కోరింది. అయితే, స్థలాన్ని ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కుటుంబీకులు మాట్లాడుతూ 2022లో తమకు పట్టాదారుపాసు పుస్తకాన్ని ప్రభుత్వం అందజేసినా కావాలని ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి

ఆశావర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నాలు, నిరసనలు నిర్వహించారు. అనంతరం వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్


వైరా: వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు


మధిర: మాటూరుపేట ఆరోగ్యకేంద్రం వద్ద..

రైతులకు న్యాయం చేస్తా..

● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


రైతులతో మాట్లాడుతున్న మంత్రి

ఏన్కూరు: సీతారామ లింక్ కెనాల్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వారావు హామీ ఇచ్చారు. మండలంలో భూనిర్వాసిత రైతులు మంగళవారం ఖమ్మంలో మంత్రిని కలిసి ఎకరానికి రూ.25లక్షల నుండి రూ30 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిహారం ఇప్పించాలని ఆదేశించారు. రైతులు మేడ ధర్మారావు, ఆది నర్సింహరావు, వెనిగండ్ల శ్రీహరి, జవ్వాది శ్రీనివాసరావు, మాలోతు నర్సింహరావు, ఆది పూర్ణయ్య, యండ్రాతి శ్రీనివాసరావు, గోసు రామకృష్ణ పాల్గొన్నారు.

ఐదు గ్యారంటీలు అమలు చేశాం

● ఎమ్మెల్యే రాగమయి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిరూరల్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీ పథకాల్లో ఐదుగ్యారంటీలు అమలు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి మున్సిపాలిటీ, కొత్తూరు, రేజర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యాలయంలో ఏడాది పాలన సందర్భంగా కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వైస్ చైర్మన్ తోట సుజలరాణి, గాదె చెన్నారావు, సింగరేణి పీఓ ప్రహ్లాద్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గొర్లమారి రామ్మోహన్‌రెడ్డి, కొప్పుల నరేందర్‌రెడ్డి, దూదిపాల రాంబాబు పాల్గొన్నారు.

వేంసూరు: రైతురాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపనలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో హాజరయ్యారు. ఏఎంసీ చైర్మెన్ ఆనందబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు కాసరి చంద్రశేఖరరెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, బోమ్మనబోయిన వెంకటేశ్వరరావు, కుప్పిరెడ్డి సీతారెడ్డి, మందపాటి రాఘవరెడ్డి ఉన్నారు.

వితరణలు..


బాధితుడికి నగదు అందజేస్తున్న సభ్యులు

కల్లూరురూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఫౌండేషన్ సౌజన్యంతో మంగళవారం ఆల్‌ఇన్‌వన్ గైడ్లు, శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ల నిర్వాహకురాలు ఉష సాధిక్, ఉయ్యూరు వైఎల్, ఉపాధ్యాయులు వీరరాఘవయ్య,కిషోర్ ఉన్నారు.

ఆర్థికసాయం

మండలంలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన ములుగుమాటి సత్యం రెండు కిడ్నీలు పాడవడంతో ప్రెస్‌క్లబ్ సభ్యులు సత్యం కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మల్లేశ్వరరావు, డేవిడ్‌రాజు, గురవయ్య, కృష్ణమూర్తి, గౌతమ్‌బాబు ఉన్నారు.

బాధిత కుటుంబానికి విద్యార్థులు..

కొణిజర్ల: మండలంలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన కొమ్ము లత కేన్సర్‌తో మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామంలోని జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సాయం చేశారు. ఈ మేరకు ఆమె కూతుళ్లు పాఠశాలలో చదువుతుండగా విద్యార్థులు రూ.2 వేలు, ఉపాధ్యాయులు రూ.5 వేలు నిత్యావసర సరుకులు అందజేశారు. హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి


మాట్లాడుతున్న రమణ

కారేపల్లి: మహిళ సాధికారితతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. మంగళవారం కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశం సూరబాక ధనమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సాధికారిత సాధించే దిశగా పాలకులు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, మేకల స్వరూపరాణి, బుజ్జమ్మ, పాయం వరలక్ష్మీ, నాగమణి, జ్యోతి, కళమ్మ, రాణి, రాధ పాల్గొన్నారు.

ఇసుక తోలకాలకు గ్రీన్‌సిగ్నల్

ఎర్రుపాలెం: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు మండలంలోని తక్కెళ్లపాడు, చొప్పకట్లపాలెం, రాజులదేవరపాడు గ్రామాల్లోని ఇసుక రీచ్‌ల్లో ఇసుక తోలకాలకు అనుమతులు వచ్చినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఇసుక రీచ్‌ల నిర్వహణ బాధ్యతలు స్వయం సహాయక గ్రూపు సభ్యులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

పర్యావరణ సమతుల్యతను కాపాడుదాం..

తల్లాడ: మండలకేంద్రంలో మంగళవారం మండల వైద్యాధికారి రత్నమనోహర్ ఆధ్వర్యంలో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని వైద్యసిబ్బంది ప్రతిజ్ఞ చేసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, ఝాన్సీ, లక్ష్మీ, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

వైరా: వైరాలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ దివ్యాంగులకు ఉపకరణాలు, వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. హెచ్ఎంలు జి. మాధరావు, ఎం.మల్లీశ్వరి, స్వప్న, ఉపాధ్యాయులు సైదులు, వాసు, లక్ష్మీ, తాళ్లూరి రవికుమార్, శ్రావణి, ఫిజియో థెరపిస్టులు జి. వసంత, ఓఎస్.పద్మావతి, సైదమ్మ ఉన్నారు.

బస్‌పాస్‌ల పంపిణీ

మధిర: దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మదర్ థెరిస్సా మానసిక దివ్యాంగుల సేవా సదనంలో గోపికృష్ణ మొబైల్స్ వారి సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. మధిర డీఎం డి.శంకర్‌రావు, సేవాసదనం నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత, ఎంఆర్‌సీ రావు, డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, విలేజ్ బస్ ఆఫీసర్ నాగుల్ మీరా, గోపికృష్ణ, మొబైల్స్ అధినేత వంశీకృష్ణ పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: స్వర్ణిక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సత్తుపల్లిలో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. వలపర్ల రవికుమార్, వీబీఓ కిన్నెర ఆనంద్, కిన్నెర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సత్తుపల్లి(కల్లూరు): దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కల్లూరు అంబేద్కర్‌నగర్ యూపీఎస్‌లో సీఎంఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. హెచ్ఎం పద్మావతి, ఐఈఆర్‌పీలు సృజన, సుధారాణి, సీఆర్‌పీలో ఎం వేలాద్రి, రాము, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

తల్లాడ: మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ ఎస్.దామోదర్ ప్రసాద్ దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు పంపిణీ చేశారు.


మధిర: బస్‌పాస్‌లతో దివ్యాంగులు..


తల్లాడ: ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్ అందజేస్తున్న ఎంఈఓ దామోదరప్రసాద్

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు ఎంఈఓ బి.మురళీమోహన్‌రావు బహుమతులు అందజేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ముదిగొండ: మండలపరిధిలోని కమలాపురం భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంఈఓ రమణయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌శ్రీను, సురేష్, లక్ష్మీనారాయణ శామ్యూల్, ఇందిరాదేవి ఉన్నారు.


వైరా: వీల్‌చైర్లు అందజేత..


సత్తుపల్లిరూరల్: బస్‌పాస్‌లు అందజేస్తున్న డీఎం రాజ్యలక్ష్మి


ముదిగొండ: కమలాపురం పాఠశాలలో..


ఎర్రుపాలెం: బనిగండ్లపాడు పాఠశాలలో..


కల్లూరులో..